రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com


ప్రకాశం జిల్లా వార్తలు



శనివారం | 14-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 616 పేజీలు: 2 వెల: రూ.7

# మోదీ, చంద్రబాబు.. రైతు బాంధవులు

- ✳ అన్నదాతలను ఆదుకోవడంలో ఇద్దరూ ఇద్దరే
- ✳ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ✳ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదల
- ✳ కందుకూరు నియోజకవర్గంలో 31,853 మందికి18.33 కోట్లు జమ
- ✳ రెండు మినీ ట్రక్కుల పంపిణీ
- ✳ ఆర్గానిక్ ఫుడ్‌స్టాల్స్ పరిశీలన




**కందుకూరు, మార్చి 13 (జాతీయ వార్త):** వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో, రైతులను ఆదుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు.. నియోజకవర్గంలోని 31,853 మందికి సంబంధించి 13.88 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రైతులకు మెగాచెక్కును అందించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రెండు మినీ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫుడ్



స్టాల్స్ ను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మండలంలోని 7,745 మంది రైతులకు 4.52 కోట్లు, గుడ్లూరు మండలంలోని 6,632 మంది రైతులకు 3.88 కోట్లు, వలేటివారిపాలెం మండలంలోని 6,365 మందికి 3.68 కోట్లు, లింగసముద్రం మండలంలో 5,764 మందికి 3.28 కోట్లు, ఉలవపాడు మండలంలో 5,347 మంది రైతులకు 2.96 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 12.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 5.58 కోట్లు కేటాయించిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేస్తూ ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరావు చెప్పారు. 2025-26 సంవత్సరానికి రైతులకు మొత్తంగా 8,985.41 కోట్లు ఇస్తుండగా, ఇందులో రాష్ట్ర

... మిగతా 2లో

# రవాణా శాఖాధికారుల.. బరితెగింపు!



- ✳ మామూళ్ల కోసం వేధింపులు
- ✳ ఇస్తే రాజమార్గం.. లేకుంటే దాడులు, కేసులు
- ✳ నిబంధనలు తొక్కిపెడుతున్న అధికారులు
- ✳ కొందరి వల్ల ఆ శాఖకు మచ్చ
- ✳ హడలిపోతున్న వాహన యజమానులు



**టంగుటూరు, మార్చి 13 (జాతీయ వార్త):** కూటమి ప్రభుత్వం అవినీతి అధికారుల భరతం పడుతున్నా.. అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తున్నా.. ప్రకాశం జిల్లాలో మాత్రం కొందరు రవాణా శాఖ అధికారులు కాసుల కోసం నిబంధనలను తొక్కిపెడుతున్నారు. మామూళ్లు ఇస్తే వాహనాలకు రాచబాటే.. లేకుంటే దాడులు, కేసులు, వేధింపులు. ఇది ప్రకాశం జిల్లాలో సర్వసాధారణమైపోయింది. కొందరు రవాణా శాఖాధికారుల తీరుతో ఆ శాఖాధికారులకు మాయనిమచ్చగా మారింది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని టంగుటూరు వద్దగల టోల్ ప్లాజా వద్ద బుధవారం అర్ధరాత్రి ఓ ఘటన చోటుచేసుకుంది, చీమకుర్తి గ్రానైట్ క్వారీ వద్ద నుంచి ఎస్ఎం ఎల్‌టి ట్రాన్స్పోర్ట్‌కు చెందిన భారీ ట్రాలీ పరిమితికి మించి మల్టీ బ్లాకు లోడ్‌తో కృష్ణపట్నం పోర్టుకు రవాణా అయింది. గ్రానైట్ లోడ్‌తో బయలుదేరిన వాహనాన్ని టంగుటూరు టోల్ ప్లాజా వద్ద రవాణా శాఖ అధికారి అడ్డుకున్నారు. పరిమితికి మించి గ్రానైట్ బ్లాకు రవాణా చేస్తున్నారంటూ నిలిపివేశారు. కాగా, మామూళ్లు ఇచ్చే జాబితాలో ఈ వాహనం లేకపోవడంతోనే రవాణా శాఖాధికారులు అడ్డుకున్నారన్న విమర్శలు వినిపించాయి. ఓ అధికారి మాత్రం ఆ లారీ డ్రైవర్‌కు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారట. దీంతో డ్రైవర్ లారీ ఓనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆ యజమాని రూ.20వేలు ఇస్తానని చెప్పినా సదరు అధికారి ససేమిరా అన్నాడట. తాను అడిగినంత ఇవ్వకపోతే లారీ కదిలేదు లేదని మంకుపట్టుపట్టారని గుసగుసలు వినిపించాయి. చివరకు లారీ ఓనర్ ఆ అధికారి అడిగినంత ఇవ్వకపోవడంతో.. తన విధులకు ఆటంకపరిచారంటూ టంగుటూరు పోలీస్ స్టేషన్లో సదరు అధికారి ఫిర్యాదు చేశాడట. ఏదేమైనప్పటికీ అడిగినంత ఇస్తే రైట్.. రైట్ అని, ఇవ్వకుంటే వేధింపులకు గురిచేస్తుంటారని లారీ డ్రైవర్లు, ఓనర్లు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



# మోదీ, చంద్రబాబు... రైతు బంధువులు



**(మొదటిపేజి తరువాయి)**

వాటా 6,560 కోట్లు, కేంద్ర వాటా 2,425 కోట్లు ఇస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, ఎరువులు అందజేయడంతోపాటు అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తోందనీ వివరించారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు, ప్రకాశం జిల్లాకు నీరు తీసుకురాబోయే వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతానికి నీరు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని పేర్కొన్నారు. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని, రైతులకు ఉపయోగపడేలా చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంతగా కష్టపడుతున్న ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్, ఐఎంసి సభ్యుడు బత్తిన సింహాద్రి, సిటిఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ ఏడి శేషారెడ్డి, హార్టికల్చర్ ఏడిఏ జ్యోతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజవర్గ బిజెపి అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కందుకూరు, మార్చి 13 (జాతీయ వార్త):** రంజాన్ పండుగను పురస్కరించుకుని, కందుకూరు పట్టణంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పెద్ద మసీదులో దువా తరువాత, ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఖర్జూరాలు తినిపించి ఉపవాసాన్ని ముగింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లింలు అత్యంత పవిత్రంగా భావిస్తుంటారని, 30 రోజులపాటు కఠిన నియమాలతో ఉపవాసాలు ఉండడం గొప్ప విషయమని అన్నారు. మసీదు, ఈద్గా,






ఖబరస్తాన్ లాంటి చోట్ల అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మల్ హుస్సేన్, డాక్టర్ ఇక్బాల్, పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, నియోజవర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాష, షేక్ సలాం, రూబీ, నాయబ్ రసూల్, ముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసే ప్రభుత్వమిది

**✻ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి ✻ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ' మూడవ విడత నిధుల జమ**



**మద్దిపాడు, మార్చి 13 (జాతీయవార్త):** రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వ్యవసాయ అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం మద్దిపాడులో నిర్వహించిన 2025 – 26 సంవత్సర జిల్లాస్థాయి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ ' మూడవ విడత నిధుల జమ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ జయంతి బాబు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ గోపీచంద్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, స్థానిక ఏఎంసి చైర్ పర్సన్ రాజేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని రైతులకు ఈ ఏడాది మూడు విడతలలో కలిపి రూ.471.34 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ఈనాము భూ సమస్యలను పరిష్కరిస్తామని, విత్తనాలు, ఎరువులు, పంట ఉత్పత్తుల కొనుగోలు వంటి అన్ని విషయాలలో రైతులకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాల దృష్ట్యా రాష్ట్రంలో వంటగ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయంలో మంత్రులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.



కలెక్టర్ మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని వచ్చే వారం నుంచి ప్రారంభిస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సాగులో వినియోగించడంపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. భూ సమస్యలను మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇచ్చి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఈ పథకం కింద ఈ ఏడాది మూడు విడతల్లో కలిపి 27,036 మంది లబ్ధిదారులకు రూ.53.67 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ఈ మేరకు రైతులకు ఈ కార్యక్రమంలో బ్యాంకు చెక్కును అందించారు. అనంతరం సంతనూతలపాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎంపీడీవో జ్యోతి, తహసిల్దార్ ఆది లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.




## విద్యాలక్ష్మి పథకంపై అవగాహన

**ఉలవపాడు, మార్చి 13 (జాతీయ వార్త):** జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకం గురించి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం లక్ష్యాలపై విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. సుజాత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ తనిఖీ



**ఉలవపాడు, మార్చి 13 (జాతీయ వార్త):** కందుకూరు నియోజకవర్గం ఎన్ఫోర్స్మెంట్ డీటీ విజయ్ భాస్కర్ శుక్రవారం భారత్ గ్యాస్ ఏజెన్సీ గొడౌన్‌తో పాటు హోటల్లు, డాబాలు, బిర్యానీ పాయింట్లను తనిఖీ చేశారు. ఇళ్లలో వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు హోటళ్లలో వాడకూడదన్నారు. ఎవరైనా వాడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ సహాయకులు ఉన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించండి



**లింగసముద్రం, మార్చి 13 (జాతీయ వార్త):** లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. 2011 మార్చి ఒకటినుండి 2012 ఫిబ్రవరి 28 మధ్య జన్మించిన బాలికలు వ్యాక్సిన్‌కు అర్హులన్నీ అన్నారు. లింగసముద్రం పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 238 మంది బాలికలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. వారందరికీ ఈ వ్యాక్సిన్ వేయిస్తామన్నారు. ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**టంగుటూరు, మార్చి 13 (జాతీయవార్త):** టంగుటూరు మండలంలో శనివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహించనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు విద్యుత్ అధికారులు తెలిపారు. రాయవారిపాలెం పరిధిలోని గ్రామాలు, టంగుటూరు టౌన్, పసుపుకుదురు, రాయవారిపాలెం. 33/11 వెలగపూడి పరిధిలోని గ్రామాలు అనంతవరం, అలకురపాడు, వెలగపూడి, తాళ్ళపాలెం, గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## 16న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ



**టంగుటూరు, మార్చి 13 (జాతీయవార్త):** అమరావతిలో ఈనెల 16న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామిని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ కోరారు. వెలగపూడి సచివాలయంలో ఆహ్వానపత్రికను అందజేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546